నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12



**చిత్రంలో కనిపిస్తున్నది..** దండేపల్లి మండలంలోని మామిడిపెల్లి పాఠశాల. ఈ బడిని 'మన ఊరు-మన బడి' పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. రాష్ట్ర సర్కారు రూ.52 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో డైనింగ్ హాల్, తాగునీరు, వాష్ బేసిన్, బెంచీలు, గ్రీన్‌చాక్ బోర్డులు, విద్యుత్ ఆధునీకరణ, స్మార్ట్ క్లాసులు, ఫ్యాన్లు, మేజర్, మైనర్ మరమ్మతులు చేపట్టారు. వీటికితోడు అదనంగా రూ.3.50 లక్షలతో కిచెన్ షెడ్డు, బాలబాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు నిర్మించారు. కాగా.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించనున్నారు. ఇందులోని మౌళిక వసతులను మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించనున్నారు.



మంచిర్యాల జిల్లా రాజీవ్‌నగర్ పాఠశాలలో బెంచీలపై కూర్చొని పాఠాలు వింటున్న విద్యార్థులు




ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ సర్కారు బడి

**'మన ఊరు-మన బడి' కింద చేసిన పనులు..**

అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, ప్రహరీ, తాగునీటి వసతి, విద్యుత్, ఫర్నిచర్, పెయింటింగ్, బ్లాక్‌బోర్డులు, కిచెన్ షెడ్డు, మరమ్మతులు, డైనింగ్‌హాల్, డిజిటల్ విద్య.

# సాహో సర్కారు బడి

## 'మన ఊరు-మన బడి' పథకం కింద మారిన రూపురేఖలు

- సకల హంగులతో సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు
- స్వరాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో బలోపేతమైన విద్యారంగం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 996 స్కూళ్లకు మహర్దశ

**నేడు జిల్లావ్యాప్తంగా విద్యాదినోత్సవం**

**మొండిగోడలు, శిథిలావస్థకు** చేరిన తరగతి గదులు, ప్రహరీలు లేక పశువులు, పందులతో సహవాసం, మరుగుదొడ్లు లేక బాలికల అవస్థలు, కిచెన్ షెడ్లు లేక వర్షంలోనే వంటలు, కుళాయిలు లేక నీరు తాగకపోవడం వంటి వాటితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అవస్థలు పడ్డారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న 'మన ఊరు-మన బడి' పథకంతో సర్కారు బడులు కొత్తరూపు సంతరించుకున్నాయి. వందల కోట్లు ఖర్చు చేయడంతో బడులు సర్వాంగ సుందరంగా మారాయి. మౌళిక వసతులతోపాటు కార్పొరేట్ స్థాయిలో విద్య అందిస్తుండడంతో ఉత్తీర్ణత కూడా పెరిగింది. గురుకులాలు, కేజీబీవీలు ఏర్పాటు చేయడంతో బడి బలోపేతమైంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(మంగళవారం) విద్యా దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యారంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులపై 'నమస్తే' కథనం.

*- మంచిర్యాల, జూన్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ రూపు

.. మధ్యపేజీలో



చిన్నారుల.. చిద్విలాసం

**మన ఊరు-మనబడి కింద ఎంపికైన బడులు**

- తొలి విడుత: 996
- పైలెట్ ప్రాజెక్టు కింద: 126

ఖర్చు చేయనున్న నిధులు రూ. 307.84 కోట్లు

# ఊరూరా హరితోత్సవం



మావల పార్కులో మొక్క నాటి నీరు పోస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు

- ఫ్లెక్సీలతో ర్యాలీలు.. హరితహారంపై అవగాహన
- పాల్గొన్న విప్ బాల్క సుమన్, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది
- ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు.. అలరించిన కార్యక్రమాలు
- ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసలు

మధ్య పేజీలో

**తెలంగాణ రాష్ట్ర అవతరణ** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఊరూరా నిర్వహించిన హరితోత్సవం ఉత్సాహంగా సాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ.. బైక్ ర్యాలీలు తీశారు. హరితహారంపై అవగాహన కల్పించారు. పలుచోట్ల ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. అక్కడక్కడా వ్యాసరచన, ఉపన్యాస, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటాపాటలతో హోరెత్తించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు.